

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 7 డిసెంబర్ 2025 8 పేజీలు







# పల్లె పోరుకు సిద్ధమైన పార్టీలు

- స్థానిక ఎన్నికలపై దృష్టిసారించిన పార్టీలు
- పంచాయితీ ఎన్నికల్లో ఆధిపత్యం సాధించేందుకు అధికార కాంగ్రెస్
- ప్రభుత్వ వైఫల్యాలే బిఆర్ఎస్ ప్రచారాలు
- కేంద్ర పథకాలపై బిజెపి ఆశలు




**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నగరా మోగింది.మూడు విడతల్లో ఈ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తొలి విడత ఎన్నిక డిసెంబర్ 11వ తేదీన జరగనుండగా, రెండో విడతను డిసెంబర్ 14వ తేదీన, మూడో విడత ఎన్నిక డిసెంబర్ 17వ తేదీన నిర్వహించనుంది. అయితే పార్టీలకు అతీతంగా ఈ ఎన్నికలు జరగనున్నప్పటికీ, అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఎన్నికల్లో తాము బలపర్చే అభ్యర్థుల ఎన్నికను ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నాయి. తాము బలపర్చే అభ్యర్థుల గెలుపుకు వ్యూహాలు రచిస్తున్నాయి. 2లో

## గ్రామాలను అభివృద్ధి చేసే నాయకులని ఎన్నుకోవాలి

### - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**సూర్య రెంజల్**

రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాలను అభివృద్ధి చేసే నాయకులని ఎన్నుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి, దండిగుట్ట, కళ్యాపూర్, వీరన్న గుట్ట రెంజల్, తాడిబిలోలి గ్రామాలలో జరుగుతున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాలను ఆయన పరిశీలించి, అభ్యర్థులతో మరియు నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మద్యం, డబ్బు ఇతర ప్రలోభాలకు లొంగకుండా ఓటును గ్రామ అభివృద్ధి చేసే వారికే వేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం బలపరిచిన టువంటి అభ్యర్థులకు గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థులను నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా గెలిపించుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నూడ చైర్మన్ కేశ వేణు, వ్యవసాయ డైరెక్టర్ గడుపు గంగాధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, మాజీ జడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, దండిగుట్ట సర్పంచ్ ధనుంజయ్, కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు సాయ రెడ్డి, మాజీ సర్పంచులు జావిద్, సాయ రెడ్డి,సవిత, డైరెక్టర్ కుర్మ శీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిహెచ్ రాములు, సాయిబాబా గౌడ్, ఒడ్డెక్క మోహన్, సాయిలు, ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ కవిత, అనిల్, రవి, బాబన్న గంగాధర్, సాయ గౌడ్, నరసయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతల సేవలో హెూంగార్డుల సేవలు అమూల్యం

### - కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి** 2లో



### ఎన్నికల ప్రవర్తన నియమావళి

## ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి,**



గ్రామపంచా ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళిని ఉల్లంగించిన వారిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగువాన్ అన్నారు. జిల్లాలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలుజరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రవర్తన నియమావళి నీ ఉల్లంగించవద్దని అన్నారు. జిల్లాలో మూడవ దశలో ఎన్నికలు పూర్తయ్యే వరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన తేదీ వరకు నిబంధనలు అమలు లో ఉంటాయని స్పష్టం చేశారు. మొదటి దశ, రెండవ దశలో ఎన్నికైన సర్పంచ్ వాడు సభ్యులు అభ్యర్థులు ఇతరులు కూడా మూడవ దశ ఎన్నికలు భారత్ సైనికలు పూర్తయి ఎవరు ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించరాదన్నారు. ఎవరైనా ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు.

# పల్లె పోరుకు సిద్ధమైన ప్రధాన పార్టీలు

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

**- కాంగ్రెస్ పార్టీ అధికార బలం...**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత అధికార పార్టీగా పల్లె పోరులో (పంచాయతీ ఎన్నికలు) ముందంజలో ఉంది.పథకాల అమలు వ్యూహం, ఇందిరమ్మ ఇళ్లు, చీరలు,రుణ మాఫీలు వంటి సంక్షేమ పథకాల పంపిణీ ద్వారా గ్రామీణ ఓటర్ల మద్దతు పొందుతోంది. ఈ పథకాలు గ్రామాల్లో అమలులో ఉండటం వల్ల సర్పంచ్,వార్డు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు బలపడ్డారు.ఓటరు జాబితాలు రిలీజ్‌తో మహిళా,యువ ఓటర్లపై దృష్టి సరిస్తున్నారు.అధికార బలం,సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌ను పల్లెల్లో ప్రబలంగా నిలబెట్టుతున్నాయి.

**- బీఆర్ఎస్: గత పాలన అనుభవంతో పోటీ...**

అడ్డగోలు హామీలు,మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని."చదువుకున్న విద్యావంతులు పోలింగ్ రోజు బయటకు వచ్చి సరైన నిర్ణయం తీసుకోవాలి. ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలి.రైతు నుండి విద్యార్థి వరకు,మహిళ నుండి ఉద్యోగి వరకుఎవ్వరికీ న్యాయం చేయలేదు. సమాజంలోని ప్రతి వర్గం కాంగ్రెస్ పార్టీ యొక్క మోసాన్ని గుర్తించింది".బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పరిపాలన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలతో పాటు రెండేళ్ల కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, వారు చేసిన ఎన్నికల హామీల అమలు ద్రోహాన్ని దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.



**- బీజేపీ-కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు..**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేతలు అవినీతి,పథకాల అమలులో పొరపాట్లు, పారదర్శకత లోపం వంటి విషయాల్లో తప్పిదాలు చూపిస్తూ విమర్శలు చేస్తూ ప్రజల ముందుకు వాచీ చేస్తున్నారు.పంచాయతీ ఎన్నికలను ఉపయోగించి గ్రామస్థాయి నాయకత్వాన్ని పెంపొందించి, తమ బలోపేతించుకోవాలని వ్యూహం రూపొందిస్తోంది.బీజేపీ వర్గాలు తమ పాలనలో ప్రజలకు ప్రయోజనాలు,అందించిన పథకాలను ప్రముఖంగా ప్రచారం చేస్తూ, కాంగ్రెసు ప్రభుత్వాల వైఫల్యాలను నిరూపించుకోవాలని ప్రయత్నిస్తున్నాయి.

**- ఓటర్ల ఆలోచన...**

అయితే, గ్రామీణ ఓటరు ఆలోచన ఎలా ఉన్నా, స్థానిక సమస్యలే అధిక స్థాయిలో ఈ పంచాయతీ ఎన్నికలను ప్రభావం చేయనున్న ప్పటికీ, అందుకు అనుగుణంగా వ్యూహాలు రచించే యోచనలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఉన్నాయి. స్థానిక పరిస్థితులను బట్టే సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల ఎంపిక ఉండాలని పార్టీలు ఇప్పటికే కింది క్యాడర్‌కు సంకేతాలు పంపాయి. ఈ దిశగా అన్ని పార్టీలు గెలుపు గుర్రాల కోసం వెతుకులాట ప్రారంభించాయి. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

# శాంతి భద్రతల సేవలో హెూంగార్డుల సేవలు అమూల్యం

**- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



శాంతి భద్రతల కల్పనలో హెూంగార్డుల సేవలు అమోఘమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో 63వ హెూంగార్డు దినోత్సవం పురస్కరించుకొని హెూం గార్డుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. హెూంగార్డ్స్ పరేడ్ ను తిలకించారు. హెూంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలందించిన హెూంగార్డులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూంగార్డ్స్ దేశ భద్రత, శాంతి భద్రతలు, అత్యవసర పరిస్థితిలో అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని అన్నారు. 1946లో ముంబైలో ప్రారంభమై 1962లో చైనా దాడుల అనంతరం దేశవ్యాప్తంగా స్వచ్ఛంద దళాలందరికీ ఒకే సమస్త గా ఏకం చేసి బలోపేతం చేసి హెూంగార్డు వ్యవస్థను ప్రస్తావిస్తూ జిల్లాలో చేపట్టిన పలు సంక్షేమ చర్యలను వివరించారు. జిల్లా ఏర్పాటు నుంచి మెడికల్ గ్రాంట్లు, కరోనా సమయంలో ప్రత్యేక సహాయం, సహజ/ ప్రమాద మరణాలపై ఎక్స్ గ్రేషియా, ఫ్యునరల్ చార్జీలు, వెల్ఫేర్ గ్రాంట్లు, అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలు హెూం గార్డులకు అమలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో 234 మంది హెూంగార్డులకు ఉలెన్ బ్లాంకెట్లు, రైన్ కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రోజువారి బత్యం 921 నుండి వెయ్యి రూపాయలకు చేసినట్లు తెలిపారు. పరేడ్ అలవెన్స్100 నుండి 200 కు పెంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో మరణించిన 23 మంది హెూంగార్డుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.1.15 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇటీవల మరణించిన హెూంగార్డు శ్రీనివాస్ కుటుంబానికి రూ.5,00,000 లు మంజూరైనట్లు త్వరలోనే అందిస్తామని తెలిపారు. హెూంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని యాక్సిస్ బ్యాంక్, హెచ్డిఎఫ్సి బ్యాంకుల్లో ప్రత్యేకంగా రూపొందించిన మెడికల్ ఇన్సూరెన్స్ పథకం రూ.33 లక్షలు ఇన్సూరెన్స్ కవరేజ్, 10,000 అవుట్ పేషెంట్ ఖర్చులు, రెండు ఫుల్ బాడీ చెకప్ ఓచర్లు, కుటుంబ సభ్యులకు వర్తించే వైద్య సదుపాయాలు పొందేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు.



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**- రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని నవీపేట్ మండలం అభంగపట్నం, ఎడపల్లి మండలం జానకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య, సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలకు మినహాయించి, మిగిలిన స్థానాలకు మాత్రమే ఎన్నిక జరపాలని, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.



పోలింగ్ ముగిసిన తరువాత జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రక టించాలని, కోరంను సరిచూసుకుని ఉప సర్పం చ్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించాలని, నిబంధన లకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎన్నికల నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్య వేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా జానకం పేటలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి, ఓటర్లకు వారి ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉందనే వివరాలు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ**

అనంతరం కలెక్టర్ ఎడపల్లి మండలం నెహ్రూ నగర్ లోని రేషన్ దుకాణాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సన్న బియ్యం సజావుగా పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారదర్శకంగా బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని రేషన్ డీలర్ కు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# హెూమ్ గార్డ్సు 63 వ రైసింగ్ డే కార్యక్రమంలో పాల్గొన పోలీస్ కమిషనర్

**సూర్య ఇందూర్**

63వ హెూమ్ గార్డ్సు రైసింగ్ డే కార్యక్రమం పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, హాజరుకావడం జరిగింది. ముందుగా హెూమ్ గార్డ్స్ పరేడు కార్యక్రమం గౌరవవందనం స్వీకరించి, పరేడ్ కార్యక్రమం వీక్షించడం జరిగింది. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ సేవలో నిరంతరం శ్రమిస్తున్న ప్రతి హెూం గార్డు సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1946 డిసెంబర్ 6 న ముంబై లో హెూమ్ గార్డ్స్ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, హెూంగార్డ్సు అంటే కేవలం ఒక విభాగం కాదు అది సమాజ సేవకు, శాంతి భద్రతలకు ఒక దృఢమైన మద్దతు, మన దేశ సరిహద్దులలో సైన్యంతో పాటు . మన రాష్ట్రాల లోపల పోలీసు లు మరియు ఇతర విపత్తు నిర్వాహణ సంస్థలతో కలిసి చేస్తున సేవ వెలకట్టలేనిది. వీరి సేవలు శాంతి భద్రతలకు, ప్రకృతి విపత్తులకు, రవాణా మరియు ట్రాఫిక్ నిర్వాహణల " ప్రభుత్వ కార్యక్రమాల అమలులో వీరి పాత్ర అసాధారణమైనది. గతంలో ఎన్నికల బందోబస్తులు. వండుగల నిర్వ హణలో, కోవిడ్–19 పరిస్థితుల లో వీరి కృషి అనితరసాధ్యం, రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహణ , అన్ని సందర్భాలలో



ముందుండి ప్రజలను రక్షించడంలో అమోఘం అనియు, వీరు ప్రధాన ంగా పోలీస్ శాఖలో చక్కని విధులు నిర్వహించ డం జరుగుతుందని, ప్రధానంగా శాంతి భద్రతల విషయంలో, షీ టీమ్స్ ద్వారా ఆకతాయిల ఆటకట్టడినికి, కళా బృందం ద్వారా, డ్రగ్స్ అసాంఘీక శక్తులు, మూఢనమ్మకాలను తొలగించడా నికి మొదలగు పద్ధతుల ద్వారా వారి సేవలు సద్వినియోగం చేసుకుంటున్నామని, వీరి కి మెడికల్ గ్రాంట్ రూ 10,000/– చొప్పు న 6 గురికి మంజూరు చేయబడిందని, కరోనా సమయంలో 131 మందికి రూ. 5,000/– చొప్పున ఇవ్వడం జరిగిందని, రోజువారి భత్యం రూ 921 /– నుండి రూ 1000/– పెంచబ డిందని , రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సౌకర్యం, డబల్ బెడ్రూమ్ హౌసింగ్ స్కీమ్ అందించే ప్రస్తావన కూడా ప్రభుత్వం పరిశీలనలో ఉందని, వీరి సంక్షేమ చర్యలలో భాగంగా హెచ్.డి.ఎఫ్.సి మరియు ఆక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో వైద్య బీమా సౌకర్యలు (రూ?33,00,000/– వైద్య బీమా కవరేజీ ) కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఈ మధ్య కాలంలో విధి నిర్వాహణలో అత్యుతమ సేవలు అందించిన 20 మంది హెూమ్ గార్డ్సుకు ప్రశం సా పత్రములు అందజేయడం జరిగింది. వెల్నెస్ హాస్పటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన హెల్త్ కార్డ్సు కూడా సిబ్బంది అందరికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి రిజర్వు ఇన్స్పెక్టర్స్ సతీష్ (హెూమ్ గార్డ్స్ ). శేఖర్ బాబు (ఎమ్.టి.ఓ), శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్ ). ఆర్.ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి, నిర్లక్ష్యం, అమలు కానీ హామీలు... ఇదే కాంగ్రెస్ 2 సంవత్సరాల పాలన..

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనపై మండిపడి, ప్రజలకు నిజాలు తెలియచేస్తాం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళ పూర్తయ్యాయి కానీ నామమాత్రంగా కూడా అభివృద్ధి కనిపించడం లేదు. మోసాలు, అవినీతి, నిర్లక్ష్యం మాత్రమే పెరిగాయి" అని ఆరోపించారు.బీజేపీ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోధన్ షుగర్ ఫ్యాక్టరీకు ఎటువంటి పునరుద్ధరణ చర్యలు చేపట్టలేదు.సారంగాపూర్ ఫ్యాక్టరీ పూర్తిగా పాడైపోయినా ప్రభుత్వం పట్టించుకో లేదు.తెలంగాణ యూనివర్సిటీకి ఒక్క పైసా కూడా నిధులు కేటాయించలేదు.ఇది అభివృద్ధి కాదు జిల్లావారిని మోసం చేసే పాలన" అన్నారు.విమానాశ్రయం విషయంలో కాంగ్రెస్ నేతల తీరు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అన్నారు మన నిజామాబాదుకు ఎయిర్పోర్ట్ విషయం మాట్లాడకుండా ఆదిలాబాద్‌కు ఎయిర్పోర్ట్ ఇస్తే వెళ్లి సీఎంకు సన్మానం చేసిన జిల్లా కాంగ్రెస్ నేతలు సిగ్గు పడాలి" అని ఆయన



ధ్వజమెత్తారు."జిల్లా ప్రయోజనాలు పక్కనబెట్టి, అధికారపక్షం మురికి రాజకీయాలకు నమస్కారం చేసే వాళ్లను ప్రజలు చూడటం లేదు" అన్నారు.గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే ఇప్పటి గ్రామాల్లో కనిపిస్తున్న లైటింగ్ నుంచి రోడ్ల వరకు ప్రతి చిన్న అభివృద్ధి పని కూడా కేంద్ర ప్రభుత్వం పంపిన నిధులతోనే జరుగుతోంది. గ్రామీణ భివృద్ధి అంటే కేంద్రం రాష్ట్రం వాటా దాదాపు కనబడటం లేదు" అని అన్నారు.గ్రామాల బడ్జెట్, స్మార్ట్ స్ట్రీట్‌లైట్స్, పి.ఎం గ్రామ సడక్ యోజన, జల జీవన్ మిషన్‌ఈ ప్రతిదీ కేంద్ర ప్రభుత్వమే నడిపి స్తున్నది" రేషన్ బియ్యం కేంద్రం ఇస్తుంది అన్నారు అని ఆయన వివరించారు నిజాయితీగా పనిచేసే సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి ధర్మానికి కట్టుబడి, ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే సర్పంచ్ అభ్యర్థులను మీరు గెలిపించాలి. ఆ వ్యక్తులే మీ గ్రామానికి అభివృద్ధి తెస్తారు. పార్టీ కంటే ప్రజల సేవ ముఖ్యమని భావించే నాయకుల్ని ముందుకు తేవాలి" అన్నారు. జిల్లా కాంగ్రెస్ MLAలు ఎన్నికల్లో గెలిచిన, ఓడిపోయిన నాయకులు అవినీతిలో మాత్రం ముందున్నారు. నియోజకవర్గ అభివృద్ధి మీద శ్రద్ధ ఏమాత్రం లేదుగాని, అక్రమాల మీద మాత్రం 24 గంటలూ వ్యూహాలు వేసుకుంటున్నారు" అని ఆయన విమర్శించారు.గత 2 సంవత్సరాల పాలనా లో ఇందూరు జిల్లాకు అన్యాయం జరిగింది అభివృద్ధి శూన్యం అన్నారు ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ,దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ,కార్పొరేటర్లు ప్రమోద్, మాస్టర్ శంకర్,జిల్లా కార్యదర్శి జ్యోతి,మండల అధ్యక్షులు తారక్ వేణు, ఇప్పకాయల కిషోర్, గద్దం రాజు, బీజేపీ సీనియర్ నాయకులు మల్లేష్ గుప్తా,పంచారెడ్డి శ్రీధర్, బూరుగుల వినోద్, యాదల నరేష్, అమందు విజయ్ కృష్ణ,తెరల శ్రీధర్, భూపతి, హరీష్,ఆనంద్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అవకాశమిస్తే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**సూర్య- జిక్కనూర్**



మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా ఒకసారి అవకాశం ఇస్తే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, స్వతంత్ర అభ్యర్థి షబానా బేగం పట్టణ ఓటర్లకు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణ వాసులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తన భర్త మహమ్మద్ అబ్దుల్ సలాం తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాడని, పట్టణంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని, ఎన్నికల ప్రచారంలో పట్టణవా సులు తనకు బ్రహ్మరథం పడుతున్నారని, ఓటర్లు డబ్బులకు అమ్ముడు పోకుండా నిజాయితీ పరులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, పట్టణ ప్రజల ఆశీస్సులతో తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో మహమ్మద్ అబ్దుల్ సలాం, ఆయన అనుచరులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అంక్సాపూర్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి

**సూర్య వేల్పూర్**



ఆర్మూర్ డివిజన్ స్థాయిలో ఏర్పాటుచేసిన వేస్ట్ టు వెల్త్ సైన్స్ ఎగ్జిబిషన్ నందు అంక్సాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ద్వితీ య బహుమతి సాధించారు. డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన వే స్ట్ టు వెల్త్ సైన్స్ ఎగ్జిబిషన్ జెడ్ పి హెచ్ ఎస్ ముప్కల్ నందు ఏర్పాటు చేయగా జెడ్ పి హెచ్ ఎస్ అంక్సాపూర్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు రక్షిత్ మరియు రుచితలు ప్రదర్శించిన ఎగ్జిబిషన్కు ద్వితీయ బహుమతి వచ్చిందని గైడ్ ఉపాధ్యాయుడు పసుపుల రఘునాథ్ మరియు పాఠశాల జిహెచ్ఎంఆర్ మల్లేశ్వరి తెలిపారు.ఈరోజు డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన వేస్ట్ టు వెల్త్ సైన్స్ ఎగ్జిబిషన్ నందు సుమారుగా 42 ఎగ్జిబిట్లు రావడం జరిగింది వీటిలో అంక్సాపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు మంకీ గన్ పూర్తిగ లేసి లైఫ్ జాకెట్, ఫార్మర్ జాకెట్, రోడ్ స్వీపింగ్ మిషన్, మరియు గన్ని బ్యాగ్స్ మొదలైన 20 రకాల పనికిరాని వస్తువులతో తయా రుచేసిన వస్తువులను ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ విద్యా ర్థులకు డివిజన్ స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ సంద ర్భంగా సంబంధిత ఎన్జీసి కోఆర్డినేటర్ విద్యాసాగర్ చేతుల మీదుగా మెమెంటూ మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఎగ్జిబిషన్లు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను మరియు గైడ్ టీచర్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కామారెడ్డి ఎమ్మెల్యే

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శనివారం రోజున అశోక్ నగర్ కాలనీ రైల్వే ట్రాక్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ఎమ్మెల్యే ప్రియతమ నేత కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా రచించడం గొప్ప విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్జకుంటలో ముఖాముఖి పోరు

**సూర్య- జిక్కనూర్**



సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండ లంలోని గుర్జకుంట గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు ముఖాముఖి తలప డుతున్నారు. తాజా మాజీ సర్పంచ్ కందడి మనోహర భర్త రమేష్ రెడ్డి బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తుండగా, అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సాప సంతోష్ రెడ్డి ముఖాముఖి తలపడుతున్నారు. మరో వ్యక్తి పోటీలో ఉన్న కూడా ఇద్దరి మధ్య పోటీ నెలకొనడంతో గ్రామంలో ఎన్నికలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో 8 వార్డుల్లో కూడా ముఖాముఖి పోటీ నెలకొంది. గతంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ మాజీ సర్పంచ్ భర్త రమేష్ రెడ్డి ఓట్లను అభ్యర్థిస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి సంతోష్ రెడ్డి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. బరిలో మూడో వ్యక్తి చీల్చే ఓట్లపై ఇద్దరి భవితవ్యం ఆధారపడి ఉంది. ఏది ఏమైనా ఈనెల 11వ తేదీన జరగనున్న ఎన్నికల్లో గుర్జకుంట బాదుషా ఎవరో తేలనుంది.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి మూడు దశలు పూర్తయ్యే వరకు అమలు

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో మూడు దశలలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎం సి సి అన్ని దశల ఎన్నికలు పూర్తయ్యే వరకు అమలులో కొనసాగుతుందని శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రవర్తనా నియమావళి మూడవ దశ ఎన్నికలు పూర్తయ్యే వరకు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన తేదీ వరకూ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మొదటి దశ, రెండవ దశల్లో ఎన్నికైన సర్పంచ్ , వార్డు మెంబెర్ అభ్యర్థులు లేదా ఇతరులు కూడా, మూడవ దశ ఎన్నికలు , పరోక్ష ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించ రాదన్నారుఎవరైనా ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు పాల్పడినట్లయి తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**సూర్య బాల్కొండ**



జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ శనివారం బాల్కొండ మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను , ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తరగతుల వారీగా పరిశీ లించడం జరిగింది ఉపాధ్యాయుల బోధన తీరును కూడా పరిశీలించారు తర్వాత విద్యార్థులను ప్రశ్నలు అడిగి విద్య సామర్థ్యాలను పరిశీలించారు, ఆయనతోపాటు జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీనాథం, కాసర్ల నరేష్ రావు ,విద్యార్థులతో మాట్లాడారు.వారికి తదితరు ల ఆధ్వర్యంలో విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను పరిశీలించడం జరిగింది బోధన తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు అటల్ టింకరింగ్ ల్యాబ్ ను కూడా పరిశీలించడం జరిగింది విద్యార్థులకు అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా పాఠశాలలో కిచెన్ గార్డెన్ నిర్వాణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు ఆయనతోపాటు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్, సురేష్ కుమార్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని ప్రభుత్వ కార్యా లయాల్లో పాఠశాలల్లోనూ యువజన సంఘాల అలాగే అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను మర్చిపోలేని అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించి మహనీయుడు అయ్యాడని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆయా కార్యాలయాల అధికారులు యువజన సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి

**సూర్య- జిక్కనూర్**



మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, పట్టణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ ప్రతినిధులు కర్రోళ్ల రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు భాను, నరేష్ తదితరులు ఉన్నారు

# బాల్య వివాహాల నిర్మూలనపై అన్ని మత పెద్దలతో అవగాహన సమావేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా, జిల్లా మహిళా-శిశు-వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కె. రసూల్ బీ నేతృత్వంలో బాల్యవివాహాల నిర్మూలనపై అన్ని మత పెద్దలతో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య విచ్చేసి మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడంలో మత పెద్దలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. పిల్లల వయస్సు నిర్ధారణలో తప్పుడు ఆధార్, పాన్ కార్డులు సమర్పించే ఘటనలు




పెరుగుతున్నాయని, బాల్యవివాహ నిషేధ చట్టం – 2006 ప్రకారం కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు. తప్పుడు సమాచారాన్ని మత పెద్దలు గుర్తించి సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్.కె. రసూల్ బీ మ మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనలో మహిళా-శిశు సంక్షేమ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించడంలో మత పెద్దల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఏ ఆర్ కే ఎడ్యుకేషన్ సొసైటీ సునీత బాల్య వివాహాల నిర్మూలన పై మత పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఉమెన్ కమిషన్ సభ్యురాలు సుదం లక్ష్మి , అలాగే DMWO కృష్ణవేణి , ఎండోమెంట్స్ శాఖ నుండి EO, ARK ఎడ్యుకేషన్ సొసైటీ నుండి సునీత, ప్రాజెక్ట్ CDPO, సూపర్వైజర్లు, ICPS, చైల్డ్ లైన్ యూనిట్, సఖి టీం, పోషణ అభియాన్ టీం తదితరులు పాల్గొన్నారు

## ప్రచారంలో జ్యోతి దూకుడు

**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ మండలంలో మూడో విడత నామినేషన్ల ప్రక్రియ శుక్ర వారం ముగియడంతో గ్రామీణ ఎన్నికల వేడి మరింత పెరిగింది. ఈ నెల 9వ తేదీ మధ్యా హ్నం 3 గంటల వరకు ఉపసంహరణకు గడువు ఉండగా, అదే రోజు అభ్య ర్థులకు గుర్తులు కేటాయించను న్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థు లు ప్రచారాన్ని మరింత వేగవం తం చేశారు.దేశాయిపేటగ్రామపంచాయతీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భునేకర్ జ్యోతి ప్రచారంలో దూసుకుపోతూ ఓటర్ల దృష్టిని ఆకర్షిస్తు న్నారు.ఇంటిం టికీ తిరుగుతూ,గతంలో తాను చేపట్టి న అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, భవిష్యత్ ప్రణాళికలను స్పష్టంగా తెలియజేస్తూ ఓట ర్లనుచైతన్యపరుస్తున్నారు.

**- రాజకీయ పటిమ - ప్రజల్లో మంచి పేరు**

రాజకీయ నేపథ్యం ఉన్న కుటుం బానికి చెందిన జ్యోతికి గ్రామంలో మంచి గుర్తింపు ఉంది. ముఖ్యంగా ఆమె భర్త ప్రకాష్ ఎంపీపీగా పనిచేసిన సమ యంలో ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం,సేవా భావం ,గ్రామానికి అందించిన సహాయ సహకారాలు ఇప్పటికీ ఓటర్లలో మంచిముద్ర వేయడం తో జ్యోతికి అదనపు బలంగామారాయి.గ్రామ ప్రజల్లో కుటుంబం పై ఉన్న విశ్వాసం,అభివృద్ధిపై చూపిన కట్టుబాటు,అందరితో మెలగే తీరు,ఇవన్నీ కలిసి ప్రచారానికి మరింత వేగంతెచ్చాయి.ఎన్నికలు పార్టీలకతీతంగా జరగడం కూడా ఆమెకు అనుకూలంగా మారిందని స్థానికులు చెబుతు న్నారు.

**- "జనం మావైపే.. జ్యోతి**

తమ కుటుంబం గతంలో చేసిన సేవలు, దూరదృష్టితో రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలు ఓటర్ల లో మంచి స్పందన తీసుకొస్తున్నాయని జ్యోతి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ఇంటింటి ప్రచారంలో తమకు వచ్చే ఆదరణను బట్టి విజయం తమదేనని ధీమాగా చెబుతున్నారు.నామినేషన్ల ముగింపు తర్వాత గ్రామాల్లో ఎన్నికల వేడి మరింత పెరిగిన ఈ దశలో, గ్రామంలో జ్యోతి ప్రచారం ప్రత్యేకంగా చర్చనీయాంశం అవుతోంది.వచ్చే రోజుల్లో ప్రచారం మరింత ఉత్కంఠ భరితంగా మారే అవకాశంకనిపిస్తోంది.

## ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య బోధన్**



బోధన్ రాకాసిపేటలో 26 ఏళ్లుగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ చారిటబుల్ ట్రస్ట్, త్వరలో జనరల్ ఆసుపత్రిని అందుబాటు లోకి తేనుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శుక్రవారం ఈ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరలో ప్రారంభం కానున్న ఈ జనరల్ ఆసుపత్రి ప్రైవేట్ హాస్పిటల్ల స్థాయిలో ఆధునిక వైద్య సౌకర్యాలు అందించే దుకు సిద్ధమవుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ముగ్గురు ఎండీ ఫిజీషియన్లు, ఇద్దరు జనరల్ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది నామమాత్రపు చార్జీలతో సేవలు అందిస్తారని చెప్పారు. బోధన్, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర్ రావు, నరసింహారెడ్డి, కొడాలి కిషోర్, నాగేశ్వర్ రావు, విజయ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు మాజీ జెడ్పిటిసి ఘన నివాళి

**సూర్య నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు గ్రామాలలో సమ సమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివా రం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామక్కపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ రాష్ట్ర జడ్పీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోవడా నికి రాజ్యాంగంలో బాబాసాహెబ్ చొరవతో ఏర్పాటుచేసిన ఆర్టికల్ 3 ఎంతగానో దోహదపడిందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన బాటలోనే తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలన సాగిందన్నారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా.. నూతన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత పేరు పెట్టి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి సమున్న త గౌరవం కల్పించారన్నారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. సమానత్వం, న్యాయం, హక్కుల కోసం అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ప్రతీ భారతీయుడికి ప్రేరణ, ఆయన ఆలోచనలు యువతలో మరింతగా వ్యాప్తి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సుధాకర, జానీ, బాలూ, పర్వ రెడ్డి, నాయకులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత కు ఘనంగా నివాళులు

**సూర్య బోధన్**



బోధన్ పట్టణం అంబేద్కర్ చౌరస్తా లో భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీనవ ర్గాల అభ్యున్నతికి అలుపెరు గని కృషి చేసిన మహను భావుడు, విశ్వ మేధావి డా బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల లు వేసి పంచాశీలతో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ కృష్ణ జాదవ్, బోధన్ పట్టణ సి ఐ వెంకటనారా యణ, మాజీ మున్సిపల్ చైర్మన్ అనాంపల్లి ఎల్లయ్య,, ఎస్సి ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కో కన్వీనర్ నీరడి రవి, సలహాదారులు కొండ్రా వెంకట్, మాజీ ఎంపీపీ గంగశంకర్,మాజీ కౌన్సిల్లర్స్ శరత్ రెడ్డి, దాము,సామజిక కార్యకర్త పద్మసింగ్, దళిత నాయకులు విద్యాసాగర్, లింబారి లక్ష్మణ్, కృష్ణ, సుభాష్, మోచి శంకర్, రాజు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి పాటుపడుతా

**- పొందుర్తి సర్పంచ్ అభ్యర్థి కుంట లింగారెడ్డి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



పొందుర్తి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా మని సర్పంచ్ అభ్యర్థి కుంట లింగారెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో పలు కాలనీలో ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరి స్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ సహకారంతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతనన్నారు. తనను సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## మండలంలో ఘనంగా 69 వ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య కమ్మర్‌పల్లి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం కమ్మర్ పల్లి మండల అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ మాట్లా డుతూ. కుల వివక్షత,అంటరానితనం నిర్మూలనకు బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాంతం ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు.దేశ పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం పొందుపరిచిన అంబేద్కర్ అన్ని వర్గాలకు దిక్సూచి అయ్యారని అన్నారు.ఎస్సి,ఎస్టీ,బీసీ అణగారిన వర్గాల అభ్యున్నతికి భారత రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారని, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ ఆయన ఆశయాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళులు సమర్పించిన వారిమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,నిమ్మ రాజేంద్రప్రసాద్,సార సురేష్, నవత్ రంజిత్, నరేష్,పాలెపు రవి కిరణ్,గద్దె వినయ్,బిట్ల అనిల్,సంపంగి, ఆంజనేయులు, నాగరాజు,రామంజీ,మారయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా పొందుర్తిని తీర్చిదిద్దుతా

**- సర్పంచ్ అభ్యర్థి చాకలి రాజయ్య**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



అభివృద్ధిలో పొందుర్తి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిది ద్దుతానాన్ని సర్పంచ్ అభ్యర్థి చాకలి రాజయ్య అన్నారు. శనివారం గ్రామంలో ప్రచారం నిర్వహి ంచిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడా రు. గ్రామంలో గతంలో ఎన్నో సేవలు అందించాలని భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. పింఛన్లు లేనివారికి పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు లేని కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు న్యాయం చేస్తానన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## నేటి నుండి సంత మల్లన్న జాతర ఉత్సవాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో సంత మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభమవుతున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజు అనగా ఏడవ తేదీ ఆదివారం గ్రామం నుండి రతాన్ని అలంకరించి గుట్ట పైకి తీసుకెళ్లడం జరుగుతుందని, 8వ తేదీన జాతర కార్యక్రమం ఉంటుందని, 9వ తేదీన సంత మల్లన్న స్వామికి నైవేద్యాలు సమర్పించి మొక్కులను తీర్చుకుంటామని గ్రామస్తులు తెలిపారు. ఈ జాతర ఉత్సవాలకు పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈ జతర ప్రతి ఏడు అంగరంగ వైభవంగా సాగుతుంది.

## టేక్రియల్ లో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

**-అంబేద్కర్ సేవలను మర్చిపోలేము. వివిధ సంఘాల నాయకులు**

**- అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు టేక్రియల్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 70వ వర్ధంతిని విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. భారత రాజ్యాంగ రచనకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఆయన సేవలను మరిచిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు కొత్తపల్లి సుధాకర్, గ్రామ వార్డు ఆఫీసర్ దీప్తి, మాజీ కౌన్సిలర్ శంకర్ రావు , మేడద్దుల రాజు, రవి పాటిల్, బొట్టు శీను , తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెద్ద పోతన్న గారి రాములు, కొన్నింటి చిన్న సాయిలు, కొనింటి బాల్ సాయిలు, బిల్ కలెక్టర్ రాజు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో నూతన విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

విద్యార్థులు నూతన అవకాశాలను సృష్టించుకోవాలని ప్రొఫెసర్. కే అపర్ణ అన్నారు. శనివారం తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో నూతనంగా చేరిన విద్యార్థులకు క్యాంపస్ ను పరిచయం చేస్తూ ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా NSS యూనివ ర్సిటీ సమన్వయ కర్త ,బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ప్రొఫెసర్ డా.అపర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులు ఐతే తర్వాత నుంచి చదువుచెప్పే గురువులు ఆదర్శం అన్నారు. అలాంటి గురువులను,తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు. విశ్వవిద్యాలయంలో నూతనంగా చేరిన విద్యార్థులకు విశ్వవిద్యాల యంలో ఉండే అవకాశాలను ఉపయోగించుకో వాలని భవిష్యత్ ను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలను చదివిస్తున్నారని,వాళ్ల కష్టాలను గుర్తించాలని అన్నారు. ఇప్పటినుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకోసం తగిన లక్ష్య సాధనతో పని చెయ్యాలని అన్నారు.ప్రపంచీకరణ దృష్ట్యా ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ఉద్యోగాలను




సృష్టించుకోవాలని, తద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. మనం మరి కొంతమందికి ఉపాధి కల్పించేలా తయారుకావాలని అన్నారు. ఉన్నత విద్యాసంస్థ లలో చదివి కూడా స్వంత వ్యాపారాలు చేస్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని అవకాశాలు సృష్టించుకోవాలని అన్నారు. అందుకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని అన్నారు.అందులైన మహిళలు క్రికెట్ ప్రపంచ కప్ సాధించారని, వికలాంగురాలైన అరుణిమా సిన్హా ఎవరెస్ట్ అధిరోహించారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ అందించే సౌకర్యాలను ఉపయోగించుకొని ఎదగాలని అన్నారు. ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలను అందిస్తున్నామని అన్నారు. ఇక్కడి అధ్యాపకులు అన్ని రకాలుగా అనుభవం కలిగిన వారని తెలిపారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్,జియో ఇన్ఫర్మాటిక్స్ లాంటి కోర్సు లకు అధునాతన ల్యాబ్ సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. అధునాతన లైబ్రరీ సౌకర్యం ఉందన్నారు. కాబట్టి విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని పిలుపునిచ్చారు. గతంలో ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో మంచి ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు. కొంత మంది సైంటిస్ట్ లుగా స్థిర పడ్డారని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం డా.నారాయణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లు డా.సునీత,డా.యాలాద్రి, ఏపీఆర్ఓ డా. సరిత పిట్ల ఫిజిక్స్ హెడ్ డా.మోహన్ బాబు, సోషల్ వర్క్ హెడ్ డా.అంజయ్య బందెల,కెమిస్ట్రీ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.నాగరాజు, ఫిజిక్స్ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.హరిత లక్కరాజు, అధ్యాపకులు డా.ప్రతిజ్ఞ, డా.సంతోష్ గౌడ్ డా.పోతన్న, శ్రీకాంత్ వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న తునికి ప్రత్యూష

**సూర్య- బిక్కనూర్**



సర్పంచ్ ఎన్నికలలో భాగంగా బిక్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తునికి ప్రత్యూష వేణు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజాసేవ కోసం తాను ఉపాధ్యాయురాలి ఉద్యోగానికి రాజీనామా చేసి రావడంతో ఆమె పట్ల పట్టణ ప్రజలు సానుకూలంగా మద్దతు తెలుపుతున్నారు. అనంతరం ఆమె భర్త మాజీ సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కడా లేని విధంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సహకారం తో పట్టణ రోడ్లను భవిష్యత్ తరాలకు అనుగుణంగా వెడల్పు చేసి, సెంట్రల్ లైటింగ్, ఆరోగ్య ఉప కేంద్రాలు ఇతర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు, పట్టణంలో మిగిలిన అభివృద్ధిని చేసేందుకు విద్యావంతురాలైన తన సతీమణి ప్రత్యూషను పట్టణ ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, తమకు లభిస్తున్న మద్దతును చూసి ఇతర పార్టీల నాయకులు సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు పెడుతున్నారని, వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, తమను ఎన్ని రకాలుగా అడ్డుకున్న పట్టణ ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అందే మహేందర్ రెడ్డి, బోండ్ల రామచంద్రం, సరస్వతి ప్రభాకర్, బోడ నరేష్, అంబల్ల మల్లేశం, సొసైటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బసవయ్య, రవి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## టి డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**- ప్రతి ఒక్కరికి ఓటు హక్కును ప్రసాదించిన వ్యక్తి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రతి ఒక్కరికి ప్రతి పనిలో భాగస్వామ్యం ఉండాలని ఉద్దేశంతో గత రోజుల్లో కొందరికే పరిమితమైన ఓటు హక్కును అందరికీ పరిమితం చేసిన మహోన్నత వ్యక్తి భారత రత్న డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అని టి డబ్ల్యూ జేఎఫ్ నాయకులు అన్నారు. శనివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందుగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సంఘంలో ప్రతి ఒక్కరికి గౌరవం దక్కలనే నినాదంతో అంటరాని తనం, కుల నిర్మూలన కోసం విశేష కృషి చేశాడన్నారు. అణగారిన వర్గాల న్యాయం, సమానత్వం, గౌరవం కోసం పోరాడారనీ, మహిళల సాధికారత కు, కార్మికుల హక్కుల కోసం కృషి చేశారన్నారు. కొలంబియా విశ్వవిద్యా లయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి వంటి అనేక ఉన్నత డాక్టరేట్ పట్టాలను పొందారన్నారు. ఆయన పుట్టిన రోజు ఏప్రిల్ 14 ప్రభుత్వం అధికారికంగా అంబేద్కర్ జయంతి గా సమానత్వ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యులు చర్లవంచ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాకూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో సర్పంచుల ఏకగ్రీవం

**సూర్య మాక్లూర్**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది.మాక్లూర్ మండల పరిధిలోని సింగంపల్లి తండా జాదవ్ శాంత భాయ్(కాంగ్రెస్), గంగారమంద గంగోని శోభరవీందర్(కాంగ్రెస్), అమ్రాద్ తండా మలోత్ నందినిసంతోష్(కాంగ్రెస్),కొత్తపల్లి వేములపల్లి రత్నకుమారి(కాంగ్రెస్), మెట్పల్లి బైరెల్లి పద్మవిజయ్ రావు(కాంగ్రెస్),మాదాపూర్ బేగరీ రవి, ముత్యంపల్లి శెట్టి సుప్రియగంగదర్(బీజేపీ)పోటీ లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచ్లుగా ఎన్నుకోవటమే కాదు.. గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు.ఇది ఇలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ మూడు విడతల్లో నిర్వహించబోతున్నారు.దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు కూడా ఇప్పటికే అమలులోకి వచ్చింది.డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించబోతున్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజే కౌంటింగ్ కూడా జరుగుతుంది.అదే రోజున ఫలితం కూడా వెలువబడుతుంది.

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాములు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా శనివారం జిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోదాం ను శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. క్వార్టర్లీ తనిఖీలో భాగంగా శనివారం evm గోదాం ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను , సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో వీణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**సూర్య ఇందూర్**



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని పులాంగ్ చౌరస్తాలో ఉన్న భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పూలమాలలు సమర్పించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షు డు శ్రీ దినేష్ కులచారి కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ కాలంలో అణగారిన వర్గాల కోసం అదేవిదంగా సమాన మైన న్యాయం, సమానమైన హక్కుల కోసం పోరాడిన వ్యక్తి.ఈ రోజు ఆయన స్ఫూర్తితో నరేంద్ర మోడీ గారి పరిపాలన కొనసాగుతా ఉంది. ఆయన వర్ధంతి సందర్భంగా నరేంద్ర మోడీ గారు ఆయన జయంతి రోజున రాజ్యాంగ దినంగా ప్రకటించడం జరిగింది. ఆయన జ్ఞాపకార్థం ఆయన పుట్టినప్పటి నుండి ఆయన చివరి రోజుల వరకు పంచ తీర్థాలు నిర్మించి ఆయన నివసించిన ప్రదేశము ఆయన చదువుకున్న ప్రదేశము మొట్టమొదటిసారి ఆయన అడుగుజాడల్లో ఆయన స్ఫూర్తిగా ఈ రోజు నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతోంది. ఆయన ఆశయాలకు అనుగు ణంగా భవిష్యత్తు తరాల యువత ఆయన ఆశయ సాధన కోసం ముందుకు కదలాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నాగొల్ల లక్ష్మీనారాయణ , బిజెపి జిల్లా కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివ , బిజెపి మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు

**సూర్య ఇందూర్**



కెసిఆర్ ప్రభుత్వంలో రాష్ట్ర దేశం లోనే అత్యధిక 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాని కి జయంతులు మరియు వర్ధంతిలు నిర్వహించకుండా అడ్డుపడుతుందని వాపోయారు.గత ప్రభుత్వంలో విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యను అందించడానికి సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసి నాణ్యమైన భోజనాన్ని అందించడమే కాకుండా విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విదేశీ విద్యను కూడా అందించడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేసారు.దళితులలో ఆర్థిక చైతన్యాన్ని తీసుకురావడానికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎటువంటి బ్యాంకు లింకేజీ అవసరం లేకుండాదళిత బందు పథకం ద్వారా పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి అభివృ ద్ధికి దోహద పడ్డారని అన్నారు. మహనీయులను రాజకీయాలకు అతీతంగా చూడాలని కెసిఆర్ ఏర్పాటు చేయించారనే అక్కస్సుతో విగ్రహ సందర్శనను ప్రజలకు అనుమతించటం లేదని విగ్రహ ఏర్పాటు రాష్ట్ర ప్రభత్వ నిధులతో ఏర్పాటు చేయటం జరిగిందన్న విషయాన్నీ గుర్తించి అంబేద్కర్ జయంతి, మరియు వర్ధంతలకు అనుమతించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో BRS పార్టీ SC సెల్ అధ్యక్షులు నీలగిరి రాజు,BRS పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు సత్య ప్రకాష్, BRS పార్టీ లీగల్ సెల్ కో కన్వీనర్ పులి జైపాల్, BRS నాయకులు నీలగిరిచందు, పెద్దింటి రాకేష్, జంగం రాజు, ఏడ్ల శివ, గజల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి

**సూర్య.బీర్కూర్**



భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక కామప్ప చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సంకల్పంతోనే రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలందరికీ స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అలాంటి గొప్ప నాయకుడి వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బసవరాజ్, అరిఫ్, కొరిమేరఘు, బ్రహ్మయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు మేడే శ్రీకాంత్, శివ, మధు, క్యాకయ్య గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# జిల్లా ఎన్నికల అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులకు జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ మొదటి విడత రిటర్నింగ్ అధికారులు , సహాయ జిల్లా ఎన్నికల అధికారులు అయిన ఎంపీడీవో తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ఏ విధంగా జారీచేయాలి, వాటిని ఏవిధంగా ఓటరు ఫెసిలినేషన్" సెంటర్లో అందజేయాలి, తదితర వాటి పై సూచనలు చేశారు. కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్, రెవిన్యూ, అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు సీఈవో జిల్లా పరిషత్ (పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి) డీపీవో కామారెడ్డి ఎంపీడీఓ తహసిల్దార్ లు రిటర్నింగ్ అధికారులు స్టేజ్-II డి ఎల్ పి ఓ , ఎంపీ ఓ లు పాల్గొన్నారు. మొదటివిడత ఎన్నికలు జరుగుతున్న మండలమునకు చెందిన ఎంపీడీఓ & ఏడిఈఏ లు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను డిసెంబర్ 6th, ఏడిఈఏ7th, 8th, 9th తేదీలలో ఎంపీడీఓ కార్యలయం నందు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను నిర్వహించాలి.ఎంపీడీఓ వోటరు ఫెసిలిటేషన్ కేంద్రం లో బాధ్యత గల అధికారిని ఇంచార్జీగా నియమించాలి, తగు సిబ్బందిని నియమించాలి. ఫారం-14 పోస్టల్ బ్యాలెట్ ధరఖాస్తుఫారం- 17 - ఓటరు డిక్లేరేషన్ ఫారం- 18- సంబదిత పోస్టల్ బ్యాలెట్ పేపర్ పెట్టుటకు ( కవర్-A) ఫారం- 19 - ( కవర్ B) కవర్ A బ్యాలెట్ పెట్టబడినది. కవర్ఫారం- 20- ఓటరు మార్గదర్శకాలు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం నందు ఫారాలు రిటర్నింగ్ అధికారులకు సమకూర్చాలి. అన్ని గ్రామ పంచాయతీ వార్డు ల యొక్క పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాలు అందుబాటులో ఉంచాలి.ఫారం- 17లో ఓటరు డిక్లరేషన్ చేసిన తరువాత గెజిటెడ్ అధికారి సంతకం చేయవలసి వున్నందున ఓటరు సౌకర్యార్థము ఎంపీడీవో ఒక గెజిటెడ్ అధికారిని ఫారం 17 పైన సంతకం చేయుటకు నియమించాలి. ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ పేపర్ కవర్లను వేయుటకు గాను ఒక డ్రాప్ బాక్స్ (బాలట్ బాక్స్ జంబో) ఏర్పాటు చేయలి. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారి ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రము లకు నిర్దేశించిన తేదీలలో వెళ్ళి ఫారం- 14 ద్వారా దరఖాస్తుచేసిన వెంటనే సంబదిత రిటర్నింగ్ అధికారి వారికి పోస్టల్ బ్యాలెట్ ను ఫారం 17,18,19,20 లలో జారీ చేస్తారు. చేసిన వెంటనే వోటింగ్ కంపార్టు మెంటులోకి వెళ్ళి తన వోటును" టిక్" మార్కు ద్వారా వేసి పోస్టల్ బ్యాలెట్ ఫారం 18 లో ఉంచి, దానిని ఫారం 19 cover లో పెట్టి ఫారం- 17,20 జతపరిచి బాలట్ బాక్స్ డ్రాప్ బాక్స్ లో వేయాలి. ఓటర్ ఫెసిలిటేషన్ ప్రారంభించు తేదీలను అందరూ పోటీ చేయు అభ్యర్థులకు ముందుగా రిటర్నింగ్ అధికారులు/ ఎంపీడీఓ లు తెలియపర్చాలి.మొదటి విడతకు సంబందించి తేదీ: 9.12.2025, రోజున పోటీచేయు అభ్యర్థుల సమక్షంలో పోస్టల్ బాలట్ బాక్స్ (డ్రాప్ బాక్స్) తెరిచి ఏ గ్రామ పంచాయతీలో సర్పంచులు ఎన్ని వార్డు లకు ఎన్ని, పోస్టల్ బ్యాలెట్లు కవర్లు వచ్చినవని అని రిజిస్టర్లో వ్రాసి అట్టి పోస్టల్ బ్యాలెట్ కవర్లు అన్ని ఒక ప్రత్యేక ట్రంక్ బాక్స్ లో భద్రపరిచి సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పరిచి పోలీసు భద్రత కల్పించాలి. ఇట్టి ప్రక్రియను వీడియోగ్రఫీ జరపాలి. ఇట్టి పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ఎన్నికల తేదీ అనగా మొదటి విడత ఎన్నికల తేదీ: 11.12.2025 రోజున ఉదయం, ఎంపీడీఓ/ ఏడిఈఏ జోనల్ అధికారి/ పోలీసు భద్రత తో సంబదిత రిటర్నింగ్ అధికారులకు పంపాలి.సంబదిత రిటర్నింగ్ అధికారులు ఇట్టి పోస్టల్ బ్యాలెట్ పత్రాలను వార్డు వారి బ్యాలెట్ బాక్స్ లోని పోల్ అయిన ఓట్లను లెక్కించుటకు ముందే పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించి ఫారం-26 లో నమోదు చేయాలి.అలాగే రెండవ విడత ఎన్నికలు జరుగు మండలాల నందు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రములను తేదీ: 09/12/2025 నుండి 12/12/2025 వరకు, మూడవవిడత ఎన్నికలు జరుగు మండలాల నందు తేదీ: 12/12/2025 నుండి 15/12/2025 వరకు సంబదిత మండల అభివృద్ధి అధికారులు ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పరచి తగు చర్యలు తీసుకోవాలి ఆదేశాలను ఇవ్వడంజరిగింది. ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులందరు తమ ఓటుహక్కు కలిగిన మండల కేంద్రం లోని ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్ళి నిర్దేశించిన తేదీలలో ఓటు హక్కును వినియోగించుకొనేల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు.

# నిర్లక్ష్యం వల్ల మాతాశిశు మరణాలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టీకరణ**

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి:**




ప్రసవాల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కడ కూడా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వైద్యాదికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతా శిశు మరణాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఇటీవలి కాలంలో జిల్లాలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై ఒక్కో సంఘటన వారీగా కలెక్టర్ సవివరంగా విచారణ జరిపారు. ఏ ఆసుపత్రిలో సంఘటన చోటుచేసుకుంది, మరణం సంభవించడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ, వైద్య సేవలలో ఏమైనా నిర్లక్ష్యం జరిగిందా అని అన్ని వివరాలు ఆరా తీస్తూ, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను సైతం విచారించి, వాస్తవం ఏమిటి అన్నది నిర్ధారించుకున్నారు. మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సంఘటన జరిగినా లోతుగా పరిశీలన జరుపుతామని, నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవించినట్టు వెల్లడి అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండే వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరుపుతూ, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. వలస కార్మికుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వైద్య సేవల విషయంలో వారికి తగిన సూచనలు చేస్తూ, సకాలంలో చికిత్సలు పొందేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి, నర్సింగ్ హోంలలో కూడా తప్పనిసరిగా నిపుణులైన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, వైద్య పరీక్షలు, చికిత్సలో ఎలాంటి లోపం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రక్త హీనత, బీ.పీ పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని, అవసరమైన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తూ, ఎంతో విలువైన నిండు ప్రాణాలు కాపాడాలని సూచించారు. అనంతరం గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని లింగ నిర్ధారణ చేస్తే, పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాంటి సెంటర్ల అనుమతులు రద్దు చేయాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలను ప్రోత్సహించిన వారితో పాటు, అందుకు సహకరించిన వారు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులని అన్నారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యల నివారణ కోసం ఉద్దేశించిన చట్టాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తూ, ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు. కాగా, ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ, రెన్యువల్ చేసే సమయంలో పార్కింగ్, ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉన్నాయా అన్నది పక్కాగా పరిశీలించాలని సూచించారు. బయో మెడికల్ వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా నిబంధనలకు అనుగుణంగా ధ్వంసం చేసేలా చూడాలన్నారు. సమావేశాలలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ రవీందర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్వేత, కమిటీ సభ్యుడు బుస్స ఆంజనేయులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత వైద్యాధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

# అంటరాని తనంపై పోరాటం చేసిన మహానుభావుడు

**- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయం లో శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి నీ పురస్కరి ంచుకొని మున్సిపల్ కమిషనర్ మహేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేష్ మాట్లాడారు ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ హక్కుతో అండగా నిలిచిన ఆయన భారతజాతి ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచిపోతారని స్పష్టం చేశారు.. భారత దేశానికి దశాదిశా చూపించిన డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాలు ఆరాధించదగ్గ మేధావి అని కొనియాడారు. ముఖ్యంగా దేశం ఏర్పడిన తొలినాళ్లలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసారని ఆయన దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన ఆయన ప్రపంచ మేధావులలో ఒకరని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాం గానికి ప్రతి ఒక్కరు గౌరవం ఇవ్వాల్సిందేనని అన్నారు ఈ కార్యక్రమంలో టిపిఓ భూపతి, మేనేజర్ వాసంతి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు అంజయ్య, సూర్య వర్ధన్, గంగాధర్, జ్యోతి, అవినాష్, శ్రీకాంత్ స్వామి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తిప్పపూర్ ని తీర్చిదిద్దుతా

**-సర్పంచ్ అభ్యర్థి చాకలి రాజయ్య**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



అభివృద్ధిలో తిప్పాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానాన్ని సర్పంచ్ అభ్యర్థి చాకలి రాజయ్య అన్నారు. శనివారం గ్రామంలో ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన విలేకరుల తో మాట్లాడారు. గ్రామంలో గతంలో ఎన్నో సేవలు అందించాలని భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. పింఛన్లు లేనివారికి పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్డు లేని కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు న్యాయం చేస్తానన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# గ్రామ అభివృద్ధికి పాటుపడుతా

**-తిప్పాపూర్ సర్పంచ్ అభ్యర్థి కుంట లింగారెడ్డి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



తిప్పాపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ అభ్యర్థి కుంట లింగారెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో పలు కాలనీలో ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని సమస్యల ను పరిష్కరిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ సహకారంతో తిప్పాపూర్ గ్రామాన్ని ఆదర్శవంతంగా తిప్పాపూర్ తీర్చిదిద్దు తనన్నారు. తనను సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రమాదవశత్తు కాలువలో పడి మృతి

**సూర్య.బీర్కూర్**



బీర్కూరు మండలం బరంగేడిగి గ్రామానికి చెందిన దమ్మని లింగమయ్య 65 సంవత్సరాలు అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడని స్థానికులు తెలిపారు. గ్రామస్తుల సమాచారం ప్రకారం లింగమయ్య గన్నారం శివారులోని పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆయన నడుపుతున్నటువంటి మోటార్ సైకిల్ అనుకోకుండా కాలువలో జారి పడిపోవడంతో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం వివరాలు తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోస్టుమాష్టం కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో రైల్వేల అభివృద్ధి

**- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అమృత్ అభివృద్ధి పనులను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పరిశీలించడం జరిగింది.

అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో మీడియాతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో అమృత్ పథకం ద్వారా రైల్వేల అభివృద్ధి చేస్తున్నారని, అందులో భాగంగా కామారెడ్డి రైల్వే స్టేషన్ కి దాదాపు 40



కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు రోడ్డుపై ఉన్న మడిగెలు తొలగించాల్సి వస్తుందనీ, అందులో భాగంగానే రైల్వే స్టేషన్ ముందు మడిగెలు తొలగించాల్సి వస్తుందనీ, మడిగే కోల్పోయిన వారికి ప్రభుత్వ స్థలంలో మడిగే ఇస్తామనీ హామీ ఇచ్చారు. ప్రజల అవసరాల కోసమే సర్వే నంబర్ 6 ను కబ్జాకోరల నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ, రైతులు కూరగాయలు అమ్ముకు నేందుకు అక్కడ సౌకర్యాలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల వారికి ఆదర్శప్రాయుడు డాక్టర్ అంబేద్కర్

**- బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

**- జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులు..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు గారి ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాణ ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు, అన్ని వర్గాల వారికి ఆదర్శప్రాయుడిగా నిలిచారని కొనియాడారు, అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు పెద్ద ఎడ్ల నర్సింలు, బిజెపి సీనియర్ నాయకులు బత్తిని దేవేందర్, మర్రి బాలకిషన్ మాట్లాడారు, అంటరానితనంపై ఆనాడే పోరాటం చేసి నేడు అంటరానితనం లేకుండా చేసిన మహానుభావుడని ఆయనను కీర్తించారు, అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసిన వ్యక్తిగా మంచి గుర్తింపు పొందిన అంబేద్కర్ ను నిత్యం స్మరించుకోవాలని కోరారు న్యాయ కోవిదుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కృషివల్ల నిమ్మ జాతీయులకు న్యాయం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్ , జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ , పట్టణ అధ్యక్షులు ఆగల్ దీవీటి,రాజేష్, మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు, .మాజీ అధ్యక్షులు సతీష్.జనరల్ సెక్రెటరీ పద్మ శ్రీను .ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్ .సీనియర్ నాయకులు కోవూరి బాలరాజు.కోశాధికారి గజానంద్. ఎంఆర్పిఎస్ నాయకులు పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్న వర్గాలకు ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

**- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు మాదిగ**

**సూర్య ఎల్లారెడ్డి**



ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ హక్కుతో అండగా నిలిచిన ఆయన భారతజాతి ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాంతి పద్మారావు, ఎం ఎస్ పి, నాయకులు అన్నారు . శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడారు. భారత దేశానికి దశాదిశా చూపించిన డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాలు ఆరాధించదగ్గ మేధావి అని కొనియాడారు. సమాజంలోని నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించినట్లు తెలిపారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన ఆయన ప్రపంచ మేధావులలో ఒకరని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు గౌరవం ఇవ్వాల్సిందేనని, అయితే కొన్ని పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నట్లు విమర్శించారు. అయితే మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా, సామాజిక సంఘసంస్కర్తగా, ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా దళితులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసినట్లు చెప్పారు. కాగా అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ ఆయన బాటిల్ నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు రామగల శివానందం మాదిగ, అడవి లింగాల సామిల్ మాదిగ, ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, అంబేద్కర్ సంఘం యువజన నాయకులు, బిట్ల సురేందర్, అట్కారి బబ్లు, తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిష్టాత్మక గ్లోబల్ సమ్మిట్ 2047కు డా. పైడి ఎల్లారెడ్డి రెడ్డికి ఆహ్వానం

**- పైడి ఎల్లారెడ్డిని ఆహ్వానించిన తెలంగాణ ప్రభుత్వం**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



ప్రముఖ సైంటిస్ట్, పారిశ్రామికవేత్త, బిజెపి రాష్ట్ర నాయకులు కామారెడ్డి జిల్లా వాసి పైడి ఎల్లారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమాన్ని ఈనెల 8,9 తేదీల్లో హైదరాబాద్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైసింగ్ విజన్ 2047 గ్లోబల్ సమ్మిట్ కు హాజరు కావాలని ఆహ్వాని ంచారు. త్రీ బిలియన్ డాలర్లు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సంకల్పంతో తలపెట్టి ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని తోపాటు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, జాతీయ, వివిధ రాష్ట్రాల విపక్ష నేతలు, మేధావులు, శాస్త్రవేత్తలు ఈ బృహత్ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి డాక్టర్ పైడి ఎల్లారెడ్డి కి ఆహ్వాన పత్రిక పంపారు. జపాన్ లో ఎన్నో పరిశోధనలు చేసి సఫల కంపెనీ సీఎండీగా వ్యవహరిస్తున్న పైడి ఎల్లారెడ్డి ప్రముఖ సైంటిస్ట్ గా పేరు పొందారు. వివిధ దేశాలలోని పరిశ్రమలు, సందర్శించి అక్కడ ఉన్న టెక్నాలజీ పట్ల అవగాహన ఉన్న డాక్టర్ పైడి ఎల్లారెడ్డిని తెలంగాణ రైసింగ్ విజన్-2047 కార్యక్రమానికి హాజరుకావాలని కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రముఖ సైంటిస్ట్, పారిశ్రామికవేత్త అయిన పైడి ఎల్లారెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలకడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బిజెపిలో రాష్ట్ర నాయ కునిగా కొనసాగుతున్న పైడి ఎల్లారెడ్డి కి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కలిసి రావడం జిల్లా ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి మూడు దశలు పూర్తయ్యే వరకు అమలు

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో మూడు దశలలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎం సి సి అన్ని దశల ఎన్నికలు పూర్తయ్యే వరకు అమలులో కొనసాగుతుందని శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యం లో, ప్రవర్తనా నియమావళి మూడవ దశ ఎన్నికలు పూర్తయ్యే వరకు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన తేదీ వరకూ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొదటి దశ, రెండవ దశల్లో ఎన్నికైన సర్పంచ్ , వార్డు మెంబెర్ అభ్యర్థులు లేదా ఇతరులు కూడా, మూడవ దశ ఎన్నికలు , పరోక్ష ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదన్నారుఎవరైనా ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**సూర్య బాల్కొండ**

జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ శనివారం బాల్కొండ మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను , ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తరగతుల వారీగా పరిశీలించడం జరిగింది ఉపాధ్యాయుల బోధన తీరును కూడా పరిశీలించారు తర్వాత విద్యార్థులను ప్రశ్నలు అడిగి విద్య సామర్థ్యాలను పరిశీలించారు, ఆయనతోపాటు జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీనాథం, కాసర్ల నరేష్ రావు ,విద్యార్థులతో మాట్లాడారు.

## శ్రీ సద్గురు స్వామి సమర్థ మహారాజ్ గురువందనంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం

**సూర్య బాన్సువాడ రూరల్**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం దేశాయ్పేట్ గ్రామంలో శుక్రవారం రాత్రి భక్తి శ్రద్ధల మధ్య శ్రీ సద్గురు స్వామి సమర్థ మహా రాజ్ ఆధ్వర్యంలో శ్రీ రామ నామ స్మరణ గురు వందన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ సలహా దారు లు,బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం శంభు రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కరెడ్డి ప్రత్యేకఅతిథులుగాహాజ రయ్యారు. మాజీ సర్పంచ్ మోరీల్ శ్రావణ్,మోరీల్ శ్రీనివాసులు స్వామీజీ రాక సందర్భంగా భక్తుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. స్వామీజీ భక్తులకు ప్రత్యేక ఆశీర్వాదాలు అందజేయగా, పోచారం కుటుంబ సభ్యులను కూడా స్వామీజీ ఆశీర్వదిం చారు. భక్తుల సందోహం కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదానానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సేవలుస్వీకరించారు. దేశాయ్పేట్తో పాటు సమీప గ్రామాల జన సందోహంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## గ్రామపంచాయతీ 2,3 వ విడత ర్యాండ మైజేషన్ పూర్తి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్**



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని గ్రామపంచాయతీ ఎన్నికలు 2 వ విడత, 3 వ విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కలెక్టర్, అబ్జర్వర్ సమక్షం లో పూర్తి. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత, మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సమక్షంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. మండలాల వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్ జడ్పీ సీఈవో చందర్, డీపీఓ మురళీ, dlpo శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడే శ్రీ సరస్వతి మహా క్షేత్రం 9వ వార్షికోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి మున్సిపల్ పరిధి ఒకటో వార్డులో గల ఇలిచిపూర్(అడ్లూరు) పరిధిలోని శ్రీ సరస్వతి మాక్షేత్రం 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా భక్తుల సహకారంతోనే తొమ్మిదో వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పార్సి విటల్ పటేల్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఆదివారం రోజున అనగా నేడు అంగరంగ వైభవంగా జరగనున్న తొమ్మిదో వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా మన గౌరవ శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి గారు హాజరుకానున్నారు అదేవిధంగా బ్రహ్మశ్రీ అష్టకాల మనోహర్ శర్మ దంపతులు మరియు శ్రీధర్ శర్మ ,బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ , ఆలయ పూజారులు దత్తురావు పాండే గారి సహస్రాలతో ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాలు జరుగును అదేవిధంగా మధ్యాహ్నం తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ జరుగును ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి పెద్ద మొత్తంలో భక్తులు రావాలని ఆలయ నిర్మాత విటల్ పటేల్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిద్ధ గౌడ్ నారాయణరెడ్డి మహేష్ రాములు భక్తులు సేవలో పాల్గొనాలని కోరారు.

# ఓటు కోసం తిప్పలు – తప్పని దండాలు

**సూర్య వేల్పూర్**

గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన అభ్యర్థులు ఉపసంహరణ గడువు ముగియకముందే ఓటర్లను ఆకట్టుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి దండాలు పెట్టి ఓట్లు తమకే వేయాలని కుటుంబ సభ్యులతో సహా వెళ్లి ఓటర్ను ఆకర్షించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే కొన్ని గ్రామాలలో ఉపసం హరణ కోసం బుజ్జగింపులు కొనసాగగా మరో పక్క ఓటు కోసం దండాలు పెట్టక తప్పడం లేదు. ఓట్ల కోసం ఒక్కో సంఘానికి లక్ష నుండి 5 లక్షల వరకు ఇస్తామని తనను గెలిపించినట్లయితే సంఘానికి వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పుతూ విందులు ఇస్తున్నారు. గ్రామాల్లోని ఓసి రిజర్వేషన్ వచ్చిన స్థానంలో డబ్బుతోనే సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు. రిజర్వేషన్లు బిసి ఎస్సి ఇలాంటి రిజర్వేషన్లు వచ్చిన వద్ద తమ ఆధిపత్యాన్ని నెరవేర్చుకోవడానికి ఓటర్లను ప్రసన్న చేసుకోవడానికి ఇప్పటినుంచి ప్రచారం ప్రారంభించారు. ఇదే అతను ఒక భావించిన కుల సంఘాలు సంఘ భవనాలకు లేదా తమ వార్డుకి అభివృద్ధి పనులు చేసి ఇవ్వాలని బాండ్




పేపర్ రాసి ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థికి షరతులు విధిస్తున్నారు. గ్రామంలోని ఎక్కువ ఓట్లు ఏ కులానికి ఉన్నాయో చూసుకుంటూ తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను తమ వైపు మళ్లించుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మహిళా సంఘాలను తమ వైపు తిప్పుకోవడానికి వారికి డబ్బులు ఇవ్వడానికి మధ్యవర్తిత్వం నిర్వహిస్తున్నారు. అలాగే యువత ఓటు వేయాలంటే వారికి కావలసిన అన్ని రకాల వసతులను కల్పిస్తామని హామీలు ఇస్తున్నారు. కొన్ని గ్రామాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని మందిరాలకు విరాళాలు అందిస్తామని తమ దైన శైలిలో ఓట్ల కొరకు ప్రయత్నాలు చేస్తున్నారు. సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన వ్యక్తి తమ ప్యానల్ గెలిపించుకోవడానికి కుల సంఘాలను తమ వైపు లాక్కోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతమంది వార్డు మెంబర్లు గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తూ ఉపసర్పంచ్ పదవిని తనకు ఇచ్చినట్లయితే సర్పంచ్ కు తన కులం ఓట్లు మొత్తం వేయి స్తానని డిమాండ్ పెడుతున్నారు. ఉపసర్పంచ్ పదవి కోసం ప్రయత్నాలు సాగిస్తున్న వ్యక్తులు పదవిపై ఆసక్తి లేకపోయినా చెక్ పవర్ ఉండడంతో గ్రామాలను శాసించవచ్చని అభిప్రాయపడుతున్నారు సర్పంచ్ పదవిలో పోటీ ఉన్న వ్యక్తులు ఐదు లక్షల నుండి పది లక్షల వరకు ఇస్తామని నామినేషన్ ఉపసంహరణ చేసుకోవాల్సిందిగా తెలుపగా కొంతమంది ఉపసంహరణకు మొగ్గు చూపినట్లు సమాచారం. గ్రామ పాలన కోసం వార్డు మెంబర్లకు పోటీ చేస్తున్న వ్యక్తులు కూడా తమ తమ వార్డులలో పోటీగ ఉన్న వ్యక్తులను విరమించడానికి డబ్బు ఆశ చూపుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ప్రస్తుత రాజకీయాలు డబ్బుతో ముడిపడి ఉన్నదనేది వీటన్నిటిని చూస్తే అర్థమవుతుంది.

# సాయి ఈశ్వర చారికి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

బీసీ రిజర్వేషన్ల సాధనకై పెట్రోల్ పోసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా కమిటీ ఘన నివాళులు అర్పించింది. రిజర్వేషన్ల అమలులో జరుగుచున్న జాప్యానికి నిరసిస్తూ,ఆత్మాహుతికి పాల్పడడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పలు మార్లు హామీలు ఇచ్చి,ఇచ్చిన హామీ నెరవేర్చడంలో జరుగుచున్న జాప్యాన్ని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లాకు చెందిన సాయి ఈశ్వర చారి గురువారం రోజున హైదరాబాద్ లోని క్యూ న్యూస్ ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడడంతో, హుటాహుటీనా మహాత్మా గాంధి ఆసుపత్రిలో



చికిత్సకై చేర్పించగా, పరిస్థితి విషమించి శుక్రవారం రోజున తుది శ్వాస విడిచారు. శనివారం రోజున సిరిసిల్ల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు చందనగిరి గోపాల్ మాట్లాడుతూ...విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి త్యాగం తెలంగాణ బీసీ సమాజం ఎన్నటికీ మరిచిపోదని,బీసీ రిజర్వేషన్ల బిల్లు అమల్లో జరిగిన జాప్యానికి బెంగతో పెట్రోల్ పోసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారి కుటుంబానికి తగిన నష్ట పరిహారం ఇవ్వాలని,వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. సాయి ఈశ్వర చారి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం బిల్లును ఆమోదించా లని డిమాండ్ చేశారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మనపల్లి రమేష్,సిరిసిల్ల మండల అధ్యక్షుడు ఏనుగుల రవి, ఎడిపోయిన కార్యదర్శి లచ్చన్న, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిషన్, ఆంజనేయులు,జిల్లా మాజీ అధ్యక్షుడు రవీందర్, తమ్మనపల్లి రామచంద్రం,చంద్రమౌళి,జలంధర్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆవిష్కరణ

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ముఖ్య సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ జి సతీష్ రెడ్డి , రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ సీఈవో నాగేందర్ అనుబంధముతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆవిష్కరణ చేశారు .ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ముఖ్య సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ జి సతీష్ రెడ్డి ఈ సెంటర్ ద్వారా ఇండస్ట్రీ అకాడమిక్ రీసెర్చ్ ప్రభుత్వాన్ని అనుసంధానం చేస్తూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ టెక్నాలజీ పై శిక్షణను ఇచ్చి ఉద్యోగం కల్పించే దిశగా కోర్సులు నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపూనూరి శ్రీనివాస్ తెలిపారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎడవల్లి నవత గారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా తమ కళాశాలలో ఎప్పటికప్పుడు విద్యార్థులకు చదువుతోపాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్ టెక్నికల్ స్కిల్స్ నేర్పిస్తూ ప్రతి సంవత్సరం కూడాక్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తూ ఎక్కువ మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పవన్ కుమార్ విభాధిపతులు చంద్రగిరి వంశీరాజ్ డాక్టర్ వూట్ల శ్రీధర్ ,బూర్ల సంతోష్ , ఏ శశికాంత్శ్రీధర్, జయంత్ రెడ్డి రమేష్, రమ్య , సవిత తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సిద్ధాంతాలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలి

**సూర్య, వేములవాడ**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు,రాజ్యాంగ నిర్మాత,భారత రత్న దళిత,బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ బిఅర్ అంబేద్కర్ 135వ వర్ధంతినిశనివారం బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షులు పోలాస నరేందర్ నివాళులు అర్పించారు.

## బిఎంఎస్ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఈముల సత్యనారాయణ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ :**



సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని బిఎంఎస్ కార్యాలయం నందు కేంద్ర కమిటీ కార్యదర్శి గా ఈముల సత్యనారాయణ ను నియమించారు. బిఎంఎస్ జనరల్ సెక్రటరీ వై.సారంగపాణి వారికి నియామక పత్రం అందజేశారు. అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కందుల మహేష్, ఓసీపీ-2 కార్యదర్శి మద్రి సంతోష్, ఫిట్ కమిటీ సభ్యులు తిరుపతి, సంతోష్, వెంకటేష్, రమేష్, సురేష్, మహేష్, లక్ష్మణ్, హరీష్, కాంటాక్ట్ మజ్దూర్ సంఘ్ బ్రాంచ్ కార్యదర్శి వంశీ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా.**

**సూర్య మెట్‌పల్లి**



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం పాషా మాట్లాడుతూ. ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద రాజ్యాంగం అమలు అవుతుందని అన్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయమని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి దేశ పాలన సుభిక్షంగా జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన హక్కులు కల్పించబడ్డాయి అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యే విధంగా సహకరించాలని కోరారు.

## మండలంలోనే మన గ్రామ పంచాయతీని మొదటి స్థానంలో ఉంచుతా

**సూర్య మేడిపల్లి**



మొదటి విడత ఎన్నికలలో భాగంగా మండలంలోని కొండాపూర్ గ్రామంలో పిట్టల అపర్ణ బ్యాట్ గుర్తుతో సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచింది. ఆమె గత కొంతకాలంగా సమాజసేవలో ఉండి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అవసరాలు, కష్టాలు తెలిసిన వ్యక్తిగా గ్రామప్రజలకు తెలుసు. తనకు సర్పంచ్ అభ్యర్థిగా కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఈనెల 11న జరిగే ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రజల నీరాజనాలు పొందుతుంది. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా గెలుపొందితే అవినీతి రహిత పరిపాలనను అందిస్తానని, గ్రామంలోని ప్రతి కులం నుండి ఇద్దరు పెద్ద మనుషుల తో కమిటీ వేసి గ్రామపంచాయతీకి అనుబంధంగా తీసుకొని వారి అమూల్యమైన సలహాలు స్వీకరిస్తానని వాగ్దానాలు చేస్తూ ముందుకు సాగడంతో గ్రామంలోని మహిళలు, యువకులు, మేధావులు ఓటు వేయడానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయితీకి మంజూరైన ప్రతి పైసా ఖర్చు వివరాలను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో ఎప్పటికప్పుడు పెడుతూ ప్రజలకు తెలియజేస్తానని తెలుపుతూ ఓట్లను అభ్యర్థిస్తూ గ్రామ ప్రజల నీరాజనాలు పొందుతున్నట్లు తెలుస్తుంది.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్, పెన్షనర్స్ అసోసియేషన్, టీ బిసీ జేఏ సి జగిత్యాల జిల్లా శాఖ ల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్, పెన్షన ర్స్, టీ బిసీ జేఏ సీ ప్రతినిధులు గౌరి శెట్టి విశ్వనాతం, ప్రకాష్ రావు, హన్మంత్ రెడ్డి, అశోక్ రావు,మానాల కిషన్,ఎం. డి. యాకుబ్, కట్ట గంగా దర్, శ్రీమంజరి, జలజ, లక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాలయ నిర్వాహకులకు కళాశ్రీ అధినేత సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అందరి ఆరోగ్యమే మా ఆరోగ్యం అని ఆరోగ్యాలయ నిర్వాహకులు మ్యానపురి గోపి అన్నారు. జగిత్యాల పట్టణంలో స్థానిక అభయాంజనేయ దేవాలయ ఎదురు సందిలో ఏర్పాటు చేసిన ఆరోగ్యాలయంలో సహజ సిద్ధమైన ఆర్గానిక్ కూరగాయల జ్యూస్ లు, తృణ ధాన్యాల టిఫిన్స్ తక్కువ ధరలో తయారుచేసి అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నిర్వాహకుడు గోపి దంపతులను కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు శనివారం అభినందించి సత్కరించటం జరిగింది. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి ఈ సేవలు కలవని వారు తెలిపారు.